REGD. NO. M. 3152

10—10—52 శుక్రవారం

# మునిసిపల్ ఎన్నికలలో ముక్కుదూలం పగిలిన కమ్యూనిస్టుపార్టీ!

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 24 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకటరామానాయుడు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 41

## నెల్లూరు 32 స్థానాలలో ఏ.సి.కి 23 ఆర్.ఎల్.రెడ్డికి 4, కమ్యూనిస్టుకు 5

## నెల్లూరు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు పూర్తి అయినవి. ఓట్లు లెక్కించడం మాత్రమే పూర్తి అయ్యేటప్పటికి ఇంకొక్క వార్డు మాత్రం కొరవ వున్నది. అదికూడా రేపు వుదయంతో పూర్తి కావచ్చును.

మొత్తం 32 స్థానాలకు, లెక్కించబడవలసిన రెండుపోతే, 30 స్థానాలలో ఏ. సి. రెడ్డి పక్షానికి 22, కమ్యూనిస్టు పక్షానికి 4, రేబాల రెడ్డి పక్షానికి 4 స్థానాలు లభించాయి.

ప్రజాస్వామికంలో ఓటర్ల అభిప్రాయాలు తేటతెల్లమైనాయిగదా! శాసనసభా ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి ఖం. కృష్ణారావు విజయాన్నిబట్టి కమ్యూనిస్టు ప్రాబల్యమున్నదనుకున్నారు. ఈనాడేమంటారు? కమ్యూనిస్టు పక్షానికి ముక్కు దూలం పగిలింది. ఈ వచ్చిన నాలుగైనా రెండు లాటరీమీద వచ్చినవేగాని, వాటిని అధిక సంఖ్య కింద లెక్కించడానికే వీలులేదు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులలో ఓడిపోయిన డాక్టర్ రామచంద్రారెడ్డి, గంగాధరం, సుబ్బరాయుడు మొదలగువారంతా డింకీ కొట్టారు. అనంతరామయ్యగూడా అలాగే చెప్పుకోవచ్చు. వీటన్నిటిని బట్టి చూస్తే, అవి ప్రచారం చేసినపక్షం రూపమాపకుండా పోయింది. ఆ విధంగా శాసనసభ ఎన్నికలలో గెల్చినా మళ్లీ ఒక సంవత్సరం తిరగకుండానే పార్టీతో నిమిత్తం లేకుండా, ఇంతా సర్వేజనాయెడల మాత్రికి మున్సిపల్ కౌన్సిల్ సభ్యత్వాన్ని దాన ధర్మం చేసిన విజయవాణ్ణి ఖం. కృష్ణారావుగారి సతీమణి లక్ష్మీనరసమ్మగూడా తోక ముడిచి వెట్టుకొని హోమియోపతిక్ హాస్పిటల్ చేరింది. కావున గత శాసనసభా ఎన్నికలు కమ్యూనిస్టుల విజయానికి తార్కాణం కాదని రుజువయిపోయింది. ఇప్పుడు ప్రజలంతా—

> ఏడయా కష్టరావ్
> అయిదెకరాలు అవుదూడ?—ఏడయా॥
> రూపాయికి ఎనిమిది శేర్లు
> ఏపల్లెలో అమ్ముతున్నావ?
> ఏపురాన అమ్ముతున్నావ?—ఏమయా?

అని నిలబెట్టి అడుగుతున్నారు. ఆ దుష్ప్రచార ఫలితాలన్నీ కమ్యూనిస్టులు యింకా ఎలక్షన్లలో పెట్టుకున్న వారు కారు. ఈ తేలే కొత్తగా ఎలక్షన్లలో దూకినందున ఎట్లాలాభిస్తుంది. ఎద రున్నా ఈనాటికి ఏ. సి. రెడ్డి పక్షమందిని పలుకుతున్నారు, మాట్లాడుతున్నారు, ఏదో సహాయపడుతున్నారు. అందువల్ల రేబాలరెడ్డి పక్షం గెల్వలేదంటే ఎట్లా గెలుస్తుంది? ఆయన ఒకవేళ ఆస్పత్రిలో కూడా వార్డులు కట్టించినంత మాత్రంచేత ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఎట్లావుంటుంది? ఇకనైనా మరుగునున్న, లేదా నలుగురున్న పక్షంగా వ్యవహరించేదాని కంటే రాజీనామాయిచ్చి ఏదైనా ప్రజాజీవిత కార్యాల్లో సేవకే ఉదయించుచున్నదని మా సలహా!

### ఏ. సి. గూర్చి

ప్రజాస్వామ్య పద్ధతులమీద జరిగిన ఈ ఎన్నికలనుబట్టి, స్పష్టంగా ఏ. సి. రెడ్డి పక్షాన్ని

## ప్రముఖులైన అందరు కమ్యూనిస్టుల ఘోర పరాజయం

రుచిచూశారు. కమ్యూనిస్టులకొచ్చిన నాలుగు సీట్లు వైకెప్పినట్లు లాటరీలో వచ్చినవి, నామ కార్థం రిక్షాలో యెక్కిన శివయ్యయున్నా, పోతే ఇక రాయప్ప ఒక్కడే పిల్లపక్షంలో ఎన్నికల్లో గెల్చినవాడు. అతనుకూడా నిజంగా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగాడు. దీన్నిబట్టి చూస్తే, కమ్యూనిస్టు పక్షమే మున్సిపాలిటీలో గెల్వలేదని మనం అర్థంచేసుకోవచ్చు.

### రేబాలరెడ్డి పక్షం

రేబాలరెడ్డిగారు అసలు యిలా బరిలోకి దిగడం మాకేమాత్రం యిష్టంలేదు. ఏదో విలాసంగా కాలుంగదపలసినవ్యక్తి. ఏ. సి. వ్యతిరేక వ్యక్తుల ప్రోత్సాహంతో వారి స్వార్థం కోసం వీరు రంగంలోకి దిగడమేగాని, అంతకంటే ఏమిలేదు ఈయన ఎప్పుడూ నెల్లూరు పౌరుల నిత్యజీవిత జీవితాలతో ఏ సంబంధం

లక్షమంది పౌరులు అభిమానిస్తున్నారని అర్థం. నూటికి 70 మంది అతనిపక్ష పరిపాలనాన్ని కోరుతున్నారని తాత్పర్యం. అయితే మనం ఒకటి కోరవచ్చు. ఆపక్షంలో మరొకరు ఏ. సి. రెడ్డికంటె పుత్తమ అభ్యర్థి వుంటే ఆయన్ను ఛేర్మన్ చేయమని చెప్పవచ్చు. మరిన్ని వైస్ ఛేర్మన్ స్త్రీలకివరికైనా యివ్వమని సలహా యివ్వవచ్చు లక్షమంది జనాభాకు మున్సిపల్ స్త్రీ సభ్యులున్నా, జనాభాలో సగంమంది స్త్రీలున్నా రన్నమాట మరచిపోగూడదు. మరిన్ని టవున్లలో రెడ్లు, ముస్లిములు, వైశ్యులు, బ్రాహ్మలు, బలిజలు – వీరంతా ఛేర్మన్, వైస్ ఛేర్మన్ పదవులకు ... వారే! క్రైస్తవులకుమాత్రం అవకాశం యివ్వకున్నా యిచ్చివుండలేదు. కేసి జ్ఞానయ్య నాయుడుకి వైస్ ఛేర్మన్ పదవియిస్తే క్రైస్తవ మతాన్ని, స్త్రీలోకాన్ని తృప్తిపరచినట్లుంటుంది. ఈ సలహాను ముఖ్యంగా పాటించవలసిందిగా కోరుతున్నాము.

### ఫలితాలు

వార్డులవారిగా ఆయా అభ్యర్థులకిచ్చిన ఓట్లవివరం దిగువ యిస్తున్నాము. వార్డులో పేరు మొదటవున్నవారు గెల్చినవారు. ఇందులో 1, 2, 3, 5, 7, 8, 9, 11(జనరల్), 12, 13, 14, 15, 16, 17, 18(రిజర్వుడు), 19, 20., 21, 23 (రిజర్వుడు), 24, 25, 27 వార్డుల స్థానాలు ఏ. సి. గ్రూపుకు చెందినవి, 4, 18 (జనరల్), 22, 23 (జనరల్) ఆర్. ఎల్. రెడ్డి గారివి. 6,10,11(రిజర్వుడు, 26 కమ్యూనిస్టులవి.

• ఈగుర్తు కమ్యూనిస్టులు.

| | |
|---|---|
| **1 వ వార్డు** | |
| మంచికలపాటి కృష్ణయ్య | 288 |
| కత్తి నరసింహులుశెట్టి | 261 |
| • కొండశెట్టి శ్రీనివాసులు | 172 |
| **2 వ వార్డు** | |
| గాలి దామోదరంనాయుడు | 442 |
| • యెంత్రపాటి నాగేశ్వరరావు | 289 |
| నాశా పుల్లయ్య | 90 |
| **3 వ వార్డు** | |
| తుమ్మలచర్ల గోపాలకృష్ణయ్య | 464 |
| • కులం ఉదయుచర్లు | 270 |
| **4 వ వార్డు** | |
| రేబాల లక్ష్మీనర్సారెడ్డి | 706 |
| గల్లి నరసింహం | 234 |
| రావల్లూరి వెంకటసుబ్బారావు | 19 |
| • అమంచర్ల హనుమంతరావు | 24 |
| **5 వ వార్డు** | |
| మెరిశెట్టి సుబ్బరాయుడు | 309 |
| యం. వి. శేషారెడ్డి | 306 |
| కామిశెట్టి ఆదిశేషయ్య | 303 |
| • వాయుగండ్ల సుబ్రహ్మణ్యం | 67 |
| దొడ్డాదుల సుబ్బరావు | 79 |
| కంకా లక్ష్మీనారాయణ | 8 |

—కొరత 4వ పేజీలో.

ఎక్కువ పంటకు ★ ★ ★ ★

ప్రతి పంటలోను భూమిలో సహజంగా వుండేనత్రువ తగ్గిపోతుంది. అందువల్లనే ప్రతిసంవత్సరం కోలుపోయిన నత్రువను భర్తీచేసికుంటాము నత్రువలరూపంలో!

కాని, కాలంగడచేకొద్దీ అన్నిటితోపాటు ఎరువుల్లోగూడా ఎంతోమార్పువస్తుంది. ఎక్కువపంటకు ఆధునికఎరువులువాడుతున్నా. అందులో భాస్వరపుఎరువులు చాలమంచివి.

ఎముకల పొడి – ఎముకల జవ వాడినందువల్ల పంట యినుమడిస్తుంది. రైతు ఒక సంవత్సరము వాడి ఫలితము గమనింపవలెను.

ఎముకలపొడి ధర 224 పౌ॥ గోతంతో సహా రు 25–0–0

ఎముకల జవ ధర 224 పౌ॥ గోతంతో సహా 24–0–0

సెల్పువాక్పు ప్రత్యేకం – ఆర్డర్లు యిచ్చినవారికి అదేధరకు నెల్లూరులో డెలివరి యివ్వబడును.

★

దీ ఆంధ్రాబోన్‌మీల్ ఫెర్టిలైసర్ కో,

ఫ్యాక్టరీ: కొడవలూరు (R. S.)

ఆఫీసు: నవాబుపేట - నెల్లూరు.

చిత్రజగత్ : : : :

# ప్రశ్నోత్తరావళి

అన్ని ప్రశ్నలు నిని ఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) వెస్ట్‌కాట్ రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్ర పరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం. జ. రై

యం. యస్. పట్నాయక్ — గోపాలపురం

ప్ర: ఈస్టిండియా ఫిలిమ్స్‌వారి 'కంకాళిని' చిత్రంలో, శివరావు ఒక కురూపి అయిన ఆంగ్లోఇండియన్ కన్యతో నాట్యం చేశాడు. చిత్రాల్లో ప్రవేశపెట్టడానికి అంతకంటె అందమైనవాళ్లు మెద్రాస్‌లో దొరకలేదాండీ?

జ: కేవలం హేమ ఫేమలతా, రాజ్యాశ్రీ నాగరత్నం వ్యామోహంతో వున్న కోల్లకొండాల్లిక్కర్ — కేవలం పాటలకు ఇంగ్లీషు మాటలు దే వాడారు. అలాగే నాటకం ఇంగ్లీషు మాట్లాడుతూ, ఓగాను తోడు కృష్ణన్న పిల్ల కనిపిస్తే — ఆలోక్ల కంట్రాక్టరు పరమానందభరితుడై పోతాడు. అసలు — అందానికి తావేలేదక్కడ.

• • •

ప్ర: డి. హేమలత చిత్రాన్ని ఆరంభించింది కాదటగా?

జ: అంతేకాదు. క్యరలో 'మంత్రదండం' చిత్రంతాలూకు పబ్లిసిటీ బిల్లులన్నీ, ఆర్టిస్టుల వాకీల్నీ, ఇంకా అదిరిరతవ్వల్ని — అలా పైసలతో లెక్కకట్టి కోర్టుదానికి కవరంకూడా తీసుకొందట. హేమలతా! జిందాబాద్!

• • •

కె. కోటరెడ్డి — నెల్లూరు

ప్ర: చాలా కాలంనుంచీ అడుగుదామనుకుంటు న్నాను 'మల్లార్' అంటే అర్థంఏమిటండీ?

జ: 'మల్లార్' అంటే — ఒకరాగం.

• • •

రాలాంత్రిపు సూర్యారత్నం — సూళ్లూరుపేట

ప్ర: చక్కని డేన్సర్‌గా చెప్పుకోతగ్గయువతి మన ఫిలింఫీల్డులో యెవరైనా వున్నారా?

జ: లేకేం? వరలక్ష్మి, కన్నతల్లి మొదలైన చిత్రాలలో కొత్తగా పరిచయమైన 'వసంత' వుందిగా.

• • •

ప్ర: చిత్రానికి ఆధారం యేమిటండీ?

జ: సెల్యూలాయిడ్!

• • •

ప్ర: అసలు చిత్రం అంటే యేమిటండీ?

జ: వెలుగు నీడల సమ్మేళనం.

• • •

ప్ర: చిత్రనిర్మాతలకీ, స్టుడియోలకీ యేమిటి సంబంధం?

జ: కారుకీ, కర్మాగారానికీ వున్న సంబంధం.

• • •

ప్ర: చిత్రాలెందుకు వహాజంగా వుండాలి?

జ: మానవుడికి గుండె కాయ ఎందుకుండాలి? అందుకే.

• • •

ప్ర: మన ఆర్టిస్టులు 'పాలిటిక్స్' మీద తమ తమ అభిప్రాయాల్ని ఎందుకు ప్రకటించకూడదు?

జ: 'పాలిటిక్స్' అంటే — మన ఆర్టిస్టులకి 'లేడీస్ అండ్ డ్రిక్స్'. అటువంటప్పుడు, అసలు అభిప్రాయాలెలా వుంటాయి?

• • •

యస్. నాగరాజు — నెల్లూరు

ప్ర: 'ధర్మపత్ని'లో హీరోగా నటించిన శాంతికుమార్ ఇప్పుడు ఏంచేస్తున్నాడండీ?

జ: శక్తిరాజావారి తెలుగు అమిలిఖానల చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు.

• • •

ప్ర: ఎంతఖర్చుపెడితే మంచి చిత్రం తయ్యారవుతుంది?

జ: పిండికొద్దీ రొట్టె.

• • •

ప్ర: వి. శాంతారాం అడవి బాపిరాజు ఆర్టుడైరెక్టరా? ఏచిత్రానికి? అందులో నటీనటులెవరు?

జ: అవునవును, అడవి బాపిరాజు 'మీరాబాయి' చిత్రానికి కళాదర్శకులై 'సెట్టు'లను అందంచి చిత్రసీమలోకి ఒక కొత్త కళా సంప్రదాయాన్ని తీసుకవచ్చారు. అజ్ఞానులకళ్లకి అది కొత్తరాయిగానే కనిపించింది. ఆ నూత్న సంప్రదాయం ఆ యన తోటే అస్తమించేసింది. 'మీరాబాయి' చిత్రంలో మిస్. పలం, రాళ్లబండి కుటుంబరావు మొదలైనవాళ్లు నటించారు.

• • •

ప్ర: హాస్యనటుడు శివరావు ప్రకటించిన 'వాలీ కెన్ని' సోషల్ పిక్చరూ, 'బభ్రువాహన' పౌరాణికపిక్చరూ యెంతవరకూ వచ్చాయండీ?

జ: శివరావు ప్రయత్నాలకి ఇంకా ఒక నిర్దిష్టమైన రూపురాలేదు. రాగానే మీకు తెలియజేస్తాను.

• • •

వి. వి. రమణయ్య — గూడూరు

ప్ర: చిత్రరంగంలో వున్న ఆర్టిస్టులు — చిత్రనిర్మాణంలోకి దిగడం గురించి మీ అభిప్రాయం ఏమిటి మహాశయా?

జ: కంటికి చెడిన రెప్పవలెనే, చిత్రనిర్మాణంలోకి దిగిన ఆర్టిస్టులు — యిటు ఆర్టిస్టుగా అందుకోవలసినంత వున్నతపధాన్నీ అందుకోలేక — అటు నిర్మాతగా జీవించలేక — చిత్రరంగంలో 'త్రిశంకు'లై పోతున్నారంటాను.

• • •

కె. జి. గోపాల్ — వెంకటాపురం

ప్ర: మీరుకూడా ఓ గొప్పశాంరన పెట్టాడి, బాబూరావు పటేల్ లా, పిక్చర్ తీసి పారెయ్యకూడదూ?

జ: బాబూరావు పటేల్‌లా పిక్చర్ తియ్యాల్సిన ఖర్మంపట్టిందండీ నాకు? అయినా పిక్చర్ తియ్యాలంటే, కారటెందుకూ పెళ్లాడడం? 'బుక్' చేస్తేపోరూ!

• • •

బి. యస్. రావు — వేదాయపాళెం

ప్ర: 'సింగారి' చిత్రంలో చూపించబడిన నాట్యాల్నీ, యజమానులకంటె అన్నివిషయాలలోనూ ఎక్కువతెలివి కలిగియుండే నౌకర్లనూ; అధిక ప్రశంసలు చేస్తున్నారు. అరవదేశంలో యిటువంటి సామాన్య సీనులకే తెల్ల పాల్యూషర్‌కోసం ప్రవేశ పెట్టారా?

జ: తెలివితక్కువ నౌకర్ల ప్రవేశంవల్లనా — సాధారణంగా తమిళచిత్రాల్లో — పాపులర్ అనంతరేమ వుంటూంటుంది. విజయ కంపెనీకూడా ఆచారంలో అటువంటి నాట్యాలూ, యజమానులూ ఎక్కువే అను కోవచ్చు!

• • •

ఎ. విద్యుల్లతన్నపంతులు — కొవ్వూరు

ప్ర: రాజకీయప్రసంగాలన్నీ, ఆర్థిక సామాజిక సమస్యల సాధ్యాసాధ్యాలు — ఎందుకు మన చిత్రాలు అందించలేకపోతున్నాయి?

జ: కేవలం నిర్మాత 'మనీ'కోసం చేసే వ్యాపారం అవ్వడంకాని, దేశోద్ధరణకోసం ఏవో వాంఛలు ప్రవేశపెట్టి — దేశ్యసంసిద్ధితాయన్న సత్యం కలిగుంటో చిత్రాలు నిర్మిస్తున్నాము. ఈనాటి నిర్మాతలు, దర్శకులు, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు — తమకు మట్టుకు జీవితం గడిచిపోవాలని — ఏదొ సంపాదనతో సంబంధం లేకుండా వుంటున్నారు. అటువంటప్పుడు ఈ దుర్దశ మారదు గాక — రాజకీయాల్నీ, ఆర్థిక సామాజిక సమస్యల్ని ఎలా చర్చించగలుగుతాయి? చిత్రపరిశ్రమ విజ్ఞానంలో నాణ్యం పెరగాలంటే తప్ప ఈ ప్రాముఖ్య వృత్తి-విజ్ఞానదాయక చిత్ర నిర్మాణానికి డబ్బు పెట్టేవారంటే కలలో నైనా వారు అని తెలుసుకోవాలి గా!

—


కుష్ఠు - బొల్లి

మహారోగాది చికిత్సానిపుణులు

రెడ్డి & కో., [రిజిస్టర్డు]

H.O. గోపాలపురం (తూర్పుగోదావరిజిల్లా)

బ్రాంచి:- కావువీధి — నెల్లూరు

నారసింహ లేహ్యం

ఇది రక్తవృద్ధిని, బలమును, కండపుష్టిని, నరములకు పటుత్వమును, వీర్యవృద్ధిని కలిగించి, మూత్రము వెంట వచ్చు మేహ పడుటను, సంభోగశక్తి లోపమును ఖండించును.

—20 తు॥ డబ్బి రు 3-8-0 లు.

పి. కె. ఏ. & కంపెని,

పెరిదెప — నెల్లూరుజిల్లా.

బ్రాంచి: ట్రంకురోడ్డు - నెల్లూరు.

గనోక్యూర్

అన్ని సెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి.

సిమెంటు రేకులు!

మావద్ద సిమెంటు దోరియారేకులు - సాదారేకులు సరసమైనధరలకు దొరకును.

—వాకిచర్ల వీరయ్య, సంత పేట - నెల్లూరు.

కాకర్ల రామాకష్టయ్యగారి పక్షవాతనివారణిడిపో!

మా "భుజశక్యాదిగుళికలు" (రిజిస్టర్డు) పక్షవాతం, మదిరావాతం, దమ్ము, తిమ్మిర్లను శ్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో లేబిలు గల వానిని మాత్రమే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రకటనములో లేదు—

ఒక వారంకు ఔషధము రు.7-0-0 లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతస్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222 కాకర్లవారివీధి - నెల్లూరు



శాస్త్రీయమైన భృంగామలక తైలం

కల్పాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & ప్లీహ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, లక్ష్మణముదలివీధి, మైలాపూరు, మద్రాసు 4. ఫోన్ నెం. 85231 నం.

బ్రాంచి: 7, పారంగపాణికోవిల వీధి — కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

